

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి  గురువారం 22 జూలై 2021 సంపుటి : 02 సంచిక :356 పేజీలు : 4 వెల : రూ 3-00


# ప్రతి రంగంలో సుస్థిరత సాధించే దిశగా వర్సిటీలు

### ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



న్యూఢిల్లీ : విద్యను అందించడమే కాకుండా వివిధ రంగాల్లో నాయకులుగా ఎదిగేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతను విశ్వవిద్యాలయాలు తీసుకోవాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఓపీ జిందాల్ విశ్వవిద్యాలయం (పానిపట్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రపంచ విశ్వవిద్యాలయాల సదస్సువను ఉపరాష్ట్రపతి తన నివాసంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమావేశ ప్రాంగణం నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాబోధన అనేది విద్యార్థులకు విషయాన్ని చేరవేయడంగానే కాకుండా.. వారిలో సృజనాత్మకత, పరిశోధనాత్మకతను పెంపొందించేదిగా ఉండాలని సూచించారు. తరగతి గదుల్లో బోధించే విద్యకు ఆన్‌లైన్ విద్యాబోధన సరైన ప్రత్యామ్నాయం కాదన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విద్యాభ్యాసాన్ని సమన్వయం చేస్తూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సర్వామోదయోగ్యమైన మిశ్రమ విద్యావిధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్ననాటి నుంచే విమర్శనాత్మకమైన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా తాము ఎంచుకున్న రంగాల్లో విద్యార్థులు అద్భుతాలు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని వెంకయ్యనాయుడు చెప్పారు. కరోనా మహమ్మారి కారణంగా విద్యారంగంలో మరింత క్రమశిక్షణను పెంపొందించుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. గ్రామీణ, పట్టణ అంతరాలను తగ్గించుకుంటూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమానస్థాయిలో విద్యాబోధన అందించేందుకు మరింత కృషి జరగాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. విద్యారంగంలో సాంకేతికత, కృత్రిమమేధ వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యాబోధన, విద్యాభ్యాస విధానాలను మరింత సరళీకృతంగా, ప్రభావవంతంగా మార్చుకోవాలని చెప్పారు. ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పేదరికం, అసమానతలు, అటవీ సంపద విధ్వంసం, కాలుష్యం తదితర అంశాలను ప్రస్తావిస్తూ.. ఈ సమస్యల పరిష్కారానికి సుస్థిరాభివృద్ధి ఒక్కటే సరైన మార్గమని, ఆ దిశగా విశ్వవిద్యాలయాలు పరిష్కార మార్గాలు, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉన్నదన్నారు. 'వేదాలు, ఉపనిషత్తుల ఘనమైన వారసత్వాన్ని.. వాటిలోని జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ మరోసారి భారతదేశాన్ని విశ్వగురువుగా, విజ్ఞానకేంద్రంగా నిలబెట్టాల్సిన సరైన తరుణమిదేవ అని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ ధీరేంద్రపాల్ సింగ్, ఓపీ జిందాల్ వర్సిటీ వ్యవస్థాపక చైర్మన్ నవీన్ జిందాల్, విశ్వవిద్యాలయ ఉపకులపతి రాజ్‌కుమార్ సహా 25 దేశాలకు చెందిన 150 మందికిపైగా మేధావులు, ఉపకులపతులు ఇంటర్నెట్ వేదిక ద్వారా ఈ సదస్సులో పాల్గొన్నారు.

# రేపటి నుంచి సచివాలయ వ్యవస్థలో మార్పులు

అమరావతి: రేపటి నుండి సచివాలయ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థలో రేపటి నుంచి మార్పులు చోటుచేసుకోన్నాయి. దాదాపు రెండేళ్ల పాటు ఉద్యోగుల పనితీరును, సచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్ వ్యవస్థ పనితీరును ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించింది. ఇకపై ఉద్యోగులంతా సమయానికి విధులకు హాజరు కావాల్సిందే అంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న రిజిస్టర్ సంతకం విధానానికి స్వస్తి చెప్పింది. రేపటి నుంచి అన్ని సచివాలయాల్లో బయో మెట్రికి విధానంను ప్రవేశపెట్టనున్నారు. ప్రతి ఉద్యోగి ఆఫీసుకు వచ్చి, వెళ్లే సమయాల్లో తప్పని సరిగా బయోమెట్రిక్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇకపై ప్రతి ఉద్యోగి కూడా సచివాలయం పరిధిలోనే నివసించాలని పంచాయతీ రాజ్ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వారు



ఎక్కడ ఉండేది... పంచాయతీ అధికారికి తెలియజేయాలన్నారు. అలాగే సచివాలయ ఉద్యోగి పూర్తి చిరునామా, వివరాలను అయా కార్యాలయాల్లో అందరికీ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు సూచన ఇప్పటికే అన్ని జిల్లాలకు ఆయా జిల్లాల వారీగా ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో ఏ మాత్రం అలక్ష్యంగా ఉన్నా... సకాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించకున్నా కూడా సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీశాఖ హెచ్చరించింది. ఎక్కడైనా సాంకేతిక లోపం వస్తే... వెంటనే సంబంధిత అధికారికి చెప్పాలని సూచించింది. జులై నెల జీతం బయోమెట్రిక్‌తో లింక్ అయి వస్తుందని తెలిపారు. ఎన్నిరోజులు హాజరు ఉంటే అన్ని రోజులకే జీతం వస్తుందన్నారు. సచివాలయ ఉద్యోగులకు ఈ నెల 22 నుంచి ఎల్ఎంఎస్ ద్వారా ట్రైనింగ్ కార్యక్రమం ఉంటుందన్నారు. వ్యవస్థ ప్రారంభించి రెండేళ్లు పూర్తికావస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబర్ నెల నుంచి సచివాలయ ఉద్యోగులు ప్రొబేషన్ పీరియడ్ పూర్తవుతుందని పేర్కొంది.

# మీ వల్ల నా ఫోన్‌కు ప్లాస్టర్ వేసుకున్నాను: మమతా బెనర్జీ

కోల్‌కతా: పెగాసస్ స్పైవేర్ వివాదంపై స్పందించారు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. కేంద్రం ప్రతీదాన్ని హ్యాక్ చేస్తుందని, అందుకే తన ఫోన్‌కు తాను ప్లాస్టర్ వేసుకున్నానని ఆమె చెప్పారు. వీడియోను, ఆడియోను కూడా ట్యాప్ చేస్తున్నారని, అందుకే తాను ఫోన్‌కు ప్లాస్టర్ వేసుకున్నట్లు చెబుతూ తన ఫోన్‌ను చూపించారు. ఫోన్ల హ్యాకింగ్ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలని ఆమె సుప్రీంకోర్టును కోరారు.



పెగాసస్ చాలా ప్రమాదకరం. వాళ్లు వ్యక్తులను హింసిస్తున్నారు. కొన్నిసార్లు నేను ఎవరితోనూ మాట్లాడలేకపోతున్నాను. ఢిల్లీ లేదా ఒడిశా చీఫ్ మినిస్టర్‌లతో మాట్లాడలేకపోతున్నానని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటూ.. దేశాన్ని ఓ నిఘా కేంద్రంగా చేయాలనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. స్వేచ్ఛ ప్రమాదంలో పడింది. దీనికి బీజేపీయే కారణం. వాళ్లు తమ మంత్రులనే విశ్వసించడం లేదు. వాళ్లు అన్ని ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు అని మమత విమర్శించారు. దేశంలో స్పైగిరి నడుస్తోంది. జడ్జీలు, మంత్రుల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి. వాళ్లు ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్మూలించారు. పెగాసస్ మొత్తం ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, మంత్రులు, మీడియాల సమాచారాన్ని రాబట్టింది. దీన్ని ప్రజాస్వామ్యం దేశం నుంచి నిఘా దేశంగా మార్చాలని అనుకుంటున్నారు అని మమత అన్నారు.

# ఉనికిని కాపాడేందుకే 56 కార్పొరేషన్లు ఏర్పాటు: సజ్జల

అమరావతి: వెనుకబడిన వర్గాలలోని ప్రతి బిడ్డ... సంపన్న వర్గాల పిల్లలకు పోటీగా విద్యనభ్యసించాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర కృష్ణబలిజ కార్పొరేషన్ సమావేశంలో



ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల ఉనికిని కాపాడేందుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ కులాల రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పార్టీ కాదని, వైఎస్ జగన్‌కు పార్టీలతో పొత్తులు పెట్టుకొని అధికారంలోకి వచ్చేలా రాజకీయాలు చేయడం రాదని సజ్జల అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం ద్వారా ప్రజలు లబ్ది పొంది అభివృద్ధి చెందాలనేది ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన వాఖ్యానించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు, అధికారాలున్న కార్పొరేషన్లు జగన్రెడ్డి సొంత వర్గానికా ?

### కుర్చీలు లేని ఛైర్మన్లు బలహీనవర్గాలకా..?
### - కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: వైసీపీలోని రాజకీయ నిరుద్యోగులకు, తన సామాజిక వర్గంలోని వారికి పదవులు కట్టబెట్టడంపై ఉన్న శ్రద్ధ.. విద్యావంతులైన నిరుద్యోగులపై జగన్ రెడ్డికి లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రుల్ని డమ్మీల్ని చేశారు. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారం లేకుండా చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. తాజాగా.. నామినేటెడ్ పదవుల కేటాయింపులోనూ.. అదే వివక్ష చూపించారు. నిధులు, అధికారాలు ఉన్న పదవుల్ని సొంత వారికి కట్టబెట్టి.. బడుగు బలహీన వర్గాలకు కనీసం కుర్చీ కూడా లేని ఛైర్మన్ పదవుల్ని కేటాయించారు. రాష్ట్ర స్థాయి కీలక పదవుల్లో సింహభాగం ముఖ్యమంత్రి సామజిక వర్గంతో నింపుకోవడమే సామాజిక న్యాయం చేయడమా.? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లలో కోత పెట్టి 16,800 మందికి రాజకీయ అవకాశాలను దెబ్బతీశారు. సబ్ ప్లాన్ నిధుల్లో కోత పెట్టారు. ఇళ్ల పట్టాల పేరుతో 10వేల ఎకరాలను బడుగుల అసైన్ మెంట్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు. ప్రభుత్వ ఉద్యోగఖాళీలు భర్తీ చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన యువత రిజర్వేషన్లు కోల్పోతున్నారు. బలహీన వర్గాలపై దాడులు, అత్యాచారాలు, హత్యలకు తెగబడుతూ.. బడుగులకు రాష్ట్రంలో బతికే పరిస్థితి లేకుండా చేశారని అన్నారు. కుల మత రాగద్వేషాలకు అతీతంగా పాలన కొనసాగిస్తానని ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన జగన్రెడ్డి.. అడుగడుగునా బడుగు బలహీన వర్గాల అణచివేతే లక్ష్యంగా అధికారం చెలాయిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో.. టీటీడీ, ఏపీయస్ఆర్టీసీ, ఏపీఐఐసి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్, పోలీస్ హౌసింగ్, శాప్, ఇరిగేషన్ డెవలప్ మెంట్ బోర్డు వంటి కీలక పదవులను బడుగు బలహీన వర్గాలకు కేటాయిస్తే.. నేడు జగన్రెడ్డి ఆయా పదవులన్నింటినీ సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి.. సామాజిక న్యాయం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. బడుగు బలహీన వర్గాలు స్వయం సమృద్ధి సాధించి తమ కాళ్లపై తాము నిలబడేలా తెలుగుదేశం కృషి చేస్తే.. వారంతా తమపై ఆధారపడేలా జగన్ రెడ్డి తయారు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన వారిని, సీట్లు దక్కలేదనే అసంతృప్తితో ఉన్నవారికి పదవులిచ్చి ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అభ్యున్నతి చెందకుండా.. అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. టీటీడీ ఛైర్మన్ గా బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉండడానికి అర్హత లేదా.? బలహీనవర్గాలంటే ఎందుకంత విద్వేషం జగన్ రెడ్డీ.? వెయ్యికి పైగా నామినేటెడ్ పదవులు, 49 సలహాదర్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల స్థానం ఎంత.? ఇదేనా బడుగు బలహీనవర్గాలను ఉద్ధరించడమని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో సామాజిక న్యాయాన్ని కాపాడి, ఆయా వర్గాల పురోభివృద్ధికి తోడ్పడితే.. జగన్ రెడ్డి సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి సొంత సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దుతున్నారు. అందుకు దిగువ తెలిపిన వివరాలు పరిశీలించండని అయన అన్నారు.

# ఈ నెల 26న తీర్పుపై ఉత్కంఠ

విజయవాడ, జూలై 21, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బెయిల్ రద్దవుతుందన్న వదంతులు ఎక్కువగా విన్పిస్తున్నాయి. ప్రధానంగా వైసీపీ వ్యతిరేక మీడియా ఈ ప్రచారాన్ని ఎక్కువగా చేస్తుంది. ఈ నెల 26వ తేదీన జగన్ బెయిల్ రద్దు పిటీషన్ పై సీబీఐ విచారణ జరపనుంది. ఆరోజే తీర్పు వెలువడే అవకాశముందని న్యాయనిపుణులు చెబుతున్నారు. దీంతో ఇప్పుడు జగన్ బెయిల్ రద్దుపై ఇటు వైసీపీలోనూ, అటు టీడీపీలోనూ ఉత్కంఠ నెలకొందనే చెప్పాలి. జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణరాజు సీబీఐ కోర్టులో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే. బెయిల్ షరతులను జగన్ ఉల్లంఘిస్తున్నారని రాజుగారి తరుపున న్యాయవాదులు వాదించారు. తాను ఈ పిటీషన్ వేసినందుకే తనపై దేశ ద్రోహం కేసు కూడా పెట్టారంటూ ఆయన తరుపున న్యాయవాదులు సీబీఐ కోర్టుకు విన్నవించారు. దీనిపై జగన్ తరుపున న్యాయవాదులు తమ వాదనను లిఖితపూర్వకంగా అందచేశారు. సీబీఐ తరుపున వాదనలను మాత్రం ఇంకా న్యాయస్థానానికి చేరలేదు. ఈ నెల 26వ తేదీలోపు లిఖితపూర్వకంగా వాదనలను తెలియజేయాలని సీబీఐ న్యాయస్థానం ఆదేశించింది. రఘురామ కృష్ణరాజు చెబుతున్న దాని ప్రకారం ఈ నెల 26వ తేదీన ఈ కేసు తేలిపోతుందని, తనకు న్యాయం జరుగుతుందని గట్టిగా అంటున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వంతో జగన్ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని జగన్ పార్టీ బహిరంగంగానే ఆరోపిస్తుంది. బెయిల్ రద్దు అంశం సమీపిస్తున్న సమయంలో జగన్ దూకుడు పెంచింది కట్టడి చేయడం కోసమేనన్న విమర్శలు కూడా విన్పిస్తున్నాయి.

# దేశంలో కొత్తగా 42,015 కరోనా కేసులు.. 3,998 మరణాలు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 42,015 కరోనా కేసులు నమోదు కాగా, 3,998 మరణాలు సంభవించాయి. అయితే మహారాష్ట్రలో గతంలో సంభవించిన మరణాలను నిన్నటి మరణాలతో కలిపారు. తాజాగా నమోదైన మరణాల సంఖ్య కేవలం 489 మాత్రమే. 36,977 మంది కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జి అయ్యారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 3,12,16,337 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 4,07,170 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఈ మహమ్మారి నుంచి 3,03,90,687 మంది కోలుకున్నారు. మొత్తం మరణాల సంఖ్య 4,18,480కి చేరింది. ఇప్పటి వరకు 41,54,72,455 మంది కరోనా టీకా తీసుకున్నారు. వరుసగా 30 రోజుల నుంచి పాజిటివిటీ రేటు 3 శాతంగా నమోదు కాగా, నిన్న 2.27 శాతంగా నమోదైంది.



# ఏపీలో 2,527 కేసులు.. 19 మరణాలు

### బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా ఉద్ధృతి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 86,280 పరీక్షలు నిర్వహించగా.. 2,527 కేసులు నిర్ధారణ కాగా.. 19 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 19,46,749 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 13,197కి చేరింది. 24 గంటల వ్యవధిలో 2,412 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 19,09,613కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 23,939 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,38,38,636 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.




# జగన్‌వి అనాలోచిత నిర్ణయాలు: చినరాజప్ప

అమరావతి: పోలవరం ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్‌వి అనాలోచిత నిర్ణయాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప ఆరోపించారు. దీని వల్ల అధికారులు బలవుతున్నారని చెప్పారు. ‘‘పోలవరం సహాయ, పునరావాస కార్యక్రమాలను పూర్తి చేయకుండానే గిరిజనులను బలవంతంగా తరలిస్తున్న ప్రక్రియను జాతీయ ఎస్టీ కమిషన్ నిలదీసింది. 18 గ్రామాలకు చెందిన 1,724 నిర్వాసిత గిరిజన కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా రాజకీయ ఒత్తిళ్లతో వారిని తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం సహాయ, పునరావాసం చేపట్టాల్సి ఉండగా ఆ వివరాలేవీ పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్రానికి తెలియనివ్వట్లేదు. ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణం వల్ల జూన్ నుంచే ముంపు ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు’’ అని చినరాజప్ప ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

గురువారం 22 జూలై 2021

## అంతుచిక్కని శరద్ పవార్ ఆంతర్యం

శరద్ పవార్ కాకలు తీరిన రాజకీయ వేత్త. ఎప్పుడు ఏం చేస్తాడనేది ఎవరికీ అంతుచిక్కదు. అంతిమంగా తాను అనుకున్నది సాధిస్తుంటాడు. దాదాపు దేశంలోని అన్ని పార్టీలతోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఉత్తర ,దక్షిణ ధృవాలుగా భావించే బీజేపీ, కాంగ్రెసు పెద్దలతోనూ గట్టి బంధమే ఉంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి సుదీర్ఘమంతనాలు జరిపారు. ప్రతిపక్షాలన్నీ కలిసి కట్టుగా బీజేపీకి ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేస్తున్న వేళ ఈ అకాల సమావేశం అందర్నీ ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఇదేమంత పెద్ద అంశం కాదంటూ ఎన్సీపీ తోసిపుచ్చడానికి ప్రయత్నించింది. కానీ రాజకీయ పార్టీలు మాత్రం అనుమానాస్పదంగానే చూస్తున్నాయి. ప్రధాని, శరద్ పవార్ ల సమావేశంలో అంతర్గతంగా ఏం జరిగిందనే దానిపై వారిద్దరూ తప్ప మరొకరు చెప్పలేరు. ఆంతరంగికంగా ముఖాముఖి సాగిన సమావేశమది. అయితే సందర్భాన్ని బట్టి రకరకాల ఊహాగానాలు చెలరేగుతున్నాయి. శరద్ పవార్ రాజకీయ ఎత్తుగడలు తెలిసిన వారు దేనినీ కొట్టి పారేయడం లేదు. ఏదైనా జరగవచ్చనే చెబుతున్నారు.శరద్ పవార్ ఎత్తుగడలు రాజకీయ ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తాయి. మాయల మరాఠీ అనే పదం తెలుగులో ఎక్కువగా వాడుకలో ఉంది. అదే అర్థంలో తీసుకుంటే పవార్ ను రాజకీయ మరాఠీ గా చెప్పవచ్చు. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే అధికారంలో ఉన్నప్పటికీ భాగస్వామ్య పక్షం తరపున శరద్ పవార్ చక్రం తిప్పుతున్నారు. కీలక శాఖలన్నీ తన పార్టీ పరం చేసుకున్నారు. శివసేనలో అంతర్గతంగా ఎన్సీపీపై అసంతృప్తి నెలకొంది. కానీ అధికారం కోల్పోవడం ఇష్టం లేక సర్దుకుపోతున్నారు. శివసేన, బీజేపీల మధ్య విభేదాలు వచ్చినపుడు ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ను శరద్ పవార్ స్వయంగా బీజేపీ చెంతకు పంపించారనే వాదన సైతం ఉంది. కానీ చాలా తెలివిగా తనకేం సంబంధం లేదన్నట్లుగా వ్యూహం నడిపారు. అయితే బీజేపీ రాష్ట్రంలో బలపడితే భవిష్యత్తులో ఎన్సీపీకి కూడా మనుగడ ఉండదని గ్రహించి మళ్లీ సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు పావులు కదిపారు. శివసేన, కాంగ్రెసులతో జట్టుకట్టారు. అజిత్ పవార్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇప్పించారు. ఇవన్నీ శరద్ పవార్ ఆడే రాజకీయ చదరంగంలో ఎత్తుగడలే. సందర్భాన్ని బట్టి తగ్గడం, అవసరాన్ని బట్టి తిరుగుబాటు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. 1998లో సోనియాతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి సొంత కుంపటి పెట్టుకున్నారు. మళ్లీ అదే కాంగ్రెసుతో సుదీర్ఘ రాజకీయ భాగస్వామ్యం నడుపుతున్నారు. ఎన్ని రకాలుగా పావులు కదుపుతున్నా పవార్ కు వ్యక్తిగత రాజకీయ ఆకాంక్ష మాత్రం నెరవేరడం లేదు.బీజేపీకి కూడా శరద్ పవార్ పొడ గిట్టని పార్టీ కాదు. చీటికీమాటికీ తోక జాడిస్తున్న శివసేనను దూరంగా పెట్టేందుకు ఎన్సీపీని అక్కున చేర్చుకోవాలని గతంలో ప్రయత్నించింది. అజిత్ పవార్ కమలం పార్టీ కౌగిట్లోకి వచ్చి చేరారు. అయితే శరద్ పవార్ తనకు రాజకీయంగా బీజేపీతో కలవడం వల్ల లాభం లేదనే అంచనాతో దూరం పాటిస్తూ వస్తున్నారు. బీజేపీతో గరిష్ట ప్రయోజనం వస్తుందని బావిస్తే కచ్చితంగా ఆయన కూడా చేతులు కలపడానికి సిద్ధమే. ప్రదానమంత్రి పదవి ఎలాగూ దక్కదు. కనీసం రాష్ట్రపతి పదవి అయినా ఆఫర్ చేస్తే సానుకూలంగా స్పందించాలనేది పవార్ యోచన. కానీ బీజేపీ అంత తెలివితక్కువగా వ్యవహరించదు. 2024 నాటికి పార్టీల బలాబలాలు ఎలా ఉంటాయో తెలియదు. ఏమాత్రం బీజేపీకి మెజార్టీ సంఖ్య తగ్గినా ఇతర పార్టీలను కలుపుకుని పోవాల్సి వస్తుంది. ఇటువంటి దశలో ప్రభుత్వ ఎంపికలో రాష్ట్రపతి కీలకం . ముందుగా ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తే వారికే ఇతర పార్టీలతో బేరసారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆ అవకాశాన్ని రాష్ట్రపతి కల్పించాలి. అటువంటి కీలక సందర్భాన్ని శరద్ పవార్ వంటి రాజకీయ యోధుడి చేతిలో పెట్టడం సాహసోపేతమవుతుంది. అందువల్ల ఆ కోరిక నెరవేరే అవకాశాలు కూడా లేవు. ప్రధానమంత్రితో ప్రయివేటుగా మాట్లాడినా మహారాష్ట్రలోని తమ నాయకులకు ఎదురవుతున్న ఇబ్బందులపై ద్రుష్టి పెట్టి ఉంటారని భావించడానికి ఇదొక కారణం.శరద్ పవార్ కలయికకు ప్రధానమంత్రి కార్యాలయం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. మహారాష్ట్రలో ఎన్సీపీ నాయకులు చాలామంది కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ కుంభకోణాలు, సహకార చక్కెర కర్మాగారాలకు సంబంధించిన నిధుల అవకతవకల వంటివి వెంటాడుతున్నాయి. వీటి నుంచి తాత్కాలిక ఉపశమనం పొందేందుకు ప్రధానిని కలిశారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపక్షాలు ఇంతవరకూ పవార్ తమ కూటమిలో ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో మోడీకి వ్యతిరేకంగా ఏర్పాటయ్యే ఫ్రంట్ లో ఆయన కీలక భాగస్వామి అవుతారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పవార్ పరివారాన్ని కేంద్రం మరింతగా టార్గెట్ చేసే ప్రమాదం ఏర్పడింది. ఆ భయంతోనే తాను ప్రతిపక్ష కూటమికి మద్దతు ఇవ్వడం లేదనే సంకేతాలు పంపేందుకు ప్రధానితో భేటీని శరద్ పవార్ వినియోగించు కున్నట్లుగా భావించాలి. ప్రతిపక్ష శిబిరంలో అనైక్యత పెంచడానికి, అనుమానాలు రేకెత్తించడానికి ఈ సందర్భాన్ని బీజేపీ, ప్రధాని చక్కగా వాడుకున్నారు. రాజకీయ ఐక్యత, జాతీయ ప్రత్యామ్నాయం వంటి సైద్ధాంతిక అంశాల కంటే శరద్ పవార్ తన ప్రయోజనాలకే పెద్ద పీట వేసుకుంటారనేందుకు ఇదొక పెద్ద నిదర్శనం.

# కేంద్రంతో కయ్యానికి రెడీ అవుతున్న జగన్

విజయవాడ, జూలై 21, (న్యూస్ పల్స్)కేంద్రం మీద వైసీపీ గుర్రుగా ఉంది. ఇది ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి మాటలలో స్పష్టంగా తెలిసిపోతోంది. కేంద్రం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని, ఏపీ పట్ల వివక్ష చూపుతోందని కఠినమైన మాటలనే ఆయన వాడారు. దీనిని బట్టి చూస్తూంటే కేంద్రంతో ఢీ కొట్టాలని వైసీపీ డిసైడ్ అయిందా అన్నదే ఇక్కడ చర్చ. ఇలా ఎందుకు అకస్మాత్తుగా జగన్ నిర్ణయం తీసుకున్నారు అన్నదే ఇక్కడ డౌట్. జగన్ కి ఇపుడు వేరే దారి లేదు. అందుకే కేంద్రం మీద పోరాటానికి ఆయన రెడీ అయిపోయారు అన్న మాట వినిపిస్తోంది.జగన్ రెండేళ్ల ఏలుబడిలో చాలా సహనంతో ఉన్నారు. వీలున్నంతవరకూ అప్పులు చేసుకుంటూ ఏపీ బండిని నడిపించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినా కూడా కేంద్ర సాయం లేకపోయినా ఏపీలో ఏదో రకంగా సర్దుబాటు చేసుకున్నారు. ఇక జగన్ వల్ల అసలు కావడంలేదు. ఆయన చేయాల్సింది కూడా ఏమీ లేదు. అన్నింటా అప్పులు చేశారు, ఇక అవి వచ్చే దారి కూడా లేదు. కేంద్రమే ఆదుకోవాలి. కానీ కేంద్రం తీరు చూస్తే అసలు ఖాతరు చేయడంలేదు. ఇలా అనేక కారణాలు కలుపుకుని అసహాయత తో కూడా ధర్మాగ్రహంగానే జగన్ ఇపుడు కేంద్రం మీద దండెత్తుతున్నారు అంటున్నారు.నాడు చంద్రబాబు నాలుగేళ్ళ పాటు కేంద్రంతో సావాసం చేసి చివరి ఏడాది మోడీని దుయ్యబెడుతూ బయటకు వచ్చారు. అది వర్కౌట్ కాలేదు. ఎందుకంటే రెండు పార్టీలు చివరి దాకా కలసే ఉన్నాయన్న అభిప్రాయం జనాల్లో బలంగా ఉంది. దాంతో బీజేపీ తప్పులతో పాటు బాబు తప్పులూ ఉన్నాయని జనాలు గట్టిగా నమ్మి ఓడించారు. ఇపుడు జగన్ కేంద్రం మీద తిరగబడాలని అనుకుంటున్నారు. పైగా ఇది రైట్ టైమ్ అని కూడా భావిస్తున్నారు. కేంద్రంతో వైసీపీకి పొత్తు ఏమీ లేదు. పైగా రెండేళ్ళుగా సాయం కూడా ఏమీ చేయలేదు. ఇపుడు బీజేపీ మీద జనాలలో వ్యతిరేకత గట్టిగా ఉంది. అందువల్ల తాను ఎదురుతిరిగితే జనాలు తన వైపే ఉంటారు అన్న లెక్కతోనే జగన్ ఇలా చేశారు అంటున్నారు.ఇక జగన్ కి కేంద్రం అంటే భయం అని టీడీపీ సహా ఇతర విపక్షాలు పదే పదే విమర్శలు చేస్తున్నాయి. జగన్ అది తప్పు అని నిరూపించడానికి కూడా మోడీ తో ఢీ కొడుతున్నారు. దీని వల్ల పోయేది ఏమీ లేదు అన్నది కూడా ఆయన ఆలోచనగా ఉందిట. బెయిల్ రద్దు అయి జైలు కి వెళ్ళినా కూడా జనాల్లో సానుభూతి వస్తుంది, రాజకీయ వేధింపుల ఖాతాలో ఇది జమ అవుతుంది అని కూడా ఆలోచిస్తున్నారుట. మొత్తానికి బీజేపీకి ఎదుర్కోవడానికి ఇదే టైమ్ అని జగన్ అనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో ఉంది. ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతుంది. చివరకు సరైన సమయంలో ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ఏపీని ఆదుకోవడం లేదు. పైగా కొర్రీలు పెడుతుంది. పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల నుంచి రాష్ట్ర విభజన అంశాల వరకూ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీనిని జగన్ సీరియస్ గా తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ రెండేళ్ల కాలంలో జగన్ దాదాపు 11 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చారు. ఎన్నో వినతులు సమర్పించారు. అన్నింటికీ తన ముందు ఓకే అంటున్నా ఆ తర్వాత చర్యలు మాత్రం శూన్యం.జగన్ కు కూడా ఎన్నికల సమయం దగ్గరపడుతుంది. ప్రధానంగా మూడు రాజధానులను ఏర్పాటు చేయలేకపోయారు. కర్నూలు లో న్యాయరాజధాని ఏర్పాటు కోసం ఢిల్లీ చుట్టు ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేదు. వచ్చే ఎన్నికలకు ప్రజల వద్దకు వెళ్లాలంటే ఎలా అని జగన్ సీనియర్ నేతల వద్ద అన్నట్లు సమాచారం. పైగా ఏపీ సెంటిమెంట్ విషయంలోనూ కేంద్రం పట్టువిడుపులగా ఉండటం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వెనక్కు తగ్గడం లేదు. చేసేది కేంద్ర ప్రభుత్వమే అయినా ఎంతో కొంత మూల్యాన్ని జగన్ కూడా చెల్లించుకోవాల్సి వస్తుంది. అదే భయం వైసీపీనేతలను వెంటాడుతుంది.దీనికి తోడు జగన్ సఖ్యతగా ఉంటే కేసుల కోసమే నన్న ప్రచారం విపక్షాలు చేస్తున్నాయి. ఈ రెండేళ్లలో బీజేపీతో సఖ్యతగా ఉండి బావుకున్నదేమీ లేదు. చివరకు రఘురామ కృష్ణరాజు విషయంలోనూ తన వాదనను పట్టించుకోలేదన్న ఆగ్రహంతో జగన్ ఉన్నట్లు తెలిసింది. అందుకే కేంద్ర ప్రభుత్వంలో చేరమని ఇటీవల బీజేపీ వత్తిడి చేసినా జగన్ సున్నితంగా తిరస్కరించారంటారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డంపెట్టి మోదీపై యుద్ధం ప్రకటించాలని వైసీపీ చీఫ్ జగన్ రెడీ అయినట్లు సమాచారం. తాను కేసులకోసం భయపడబోనని ఆయన నిరూపించుకోదలచుకున్నారు. అందుకే త్వరలోనే మోదీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జగన్ నోటి నుంచి ప్రకటనలు వెలువడే అవకాశముందని తెలుగజన్ అవసరం కేంద్రానికి ఉంది కాబట్టి వారు ఏమైనా తగ్గితే ఏపీ అభివృద్ధి సాధ్యపడుతుంది అన్న మరో ఆలోచన కూడా ఉందని అంటున్నారు. ఏది ఏమైనా ముసుగులు తొలగాయి. ఇక మోడీ పట్ల గట్టిగానే ఉండాలని వైసీపీ నిర్ణయించింది అన్నదే తాజా రాజకీయ కబురుగా ఉంది.


# ఐటీఐల వైపు చూడని జనం

విశాఖపట్టణం, జూలై 21, (న్యూస్ పల్స్) విశాఖ జిల్లాలో ఆరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలతోపాటు సుమారు అరవై వరకు ప్రైవేటు ఐటీఐలున్నాయి.అయితే వీటితో ఉపాధి అవకాశాలు ఉన్నా... విద్యార్థులు మాత్రం వీటి వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధారణ డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారిలో చాలా మందికి ఉపాధి అవకాశాలు లభించని పరిస్థితులున్నాయి. పదో తరగతి పూర్తయ్యాక ప్రభుత్వరంగ, ప్రైవేటు కంపెనీల్లో ఉపాధినిచ్చే వాటిలో ఐటీఐ కోర్సులు ప్రధానమైనవి కావడంతో ప్రస్తుతం యువతరం వీటిపై దృష్టి సారిస్తున్నారు. ఐటీఐల్లో ఏడాది, రెండేళ్ల వ్యవధితో ట్రేడులున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ఏడాది నుంచి రెండేళ్ల పాటు అప్రెంటీస్ చేయాల్సి ఉంటుంది. పదో తరగతి పూర్తయిన తర్వాత మూడేళ్లు కష్టపడితే ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుంది. పిన్న వయసులోనే ఉద్యోగం సాధించేందుకు ఐటీఐ కోర్సులు బాటలు వేస్తాయి. ఆర్ఆర్బీ, బీహెచ్ఈఎల్, షిప్‌యార్డు, నేవల్ డాక్‌యార్డు, ఏపీజెన్‌కో, ఏపీఈపీడీసీఎల్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ, ల్యాండ్ సర్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చు.విశాఖ కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటీఐ, గాజువాకలో న్యూఐటీఐ, బాలికల ఐటీఐ అరకులోయ, చింతపల్లిలో ఆర్ఐటీఐ, నర్సీపట్నంలో ప్రభుత్వ ఐటీఐలున్నాయి. చింతపల్లి మండలం పెంటపాడు ఆర్ఐటీఐలో ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఫిట్టర్, మోటారు మెకానిక్ ట్రేడులు అందుబాటులో ఉన్నాయి. ఎనిమిది యూనిట్లకు మొత్తం 215 సీట్లు ఉన్నాయి. చింతపల్లికి అనుబంధంగా కొనసాగుతున్న సీలేరు ఐటీఐలో కార్పెంటరీ, ప్లంబర్, స్టెనోగ్రఫీ ట్రేడుల్లో 78 సీట్లు ఉన్నాయి.పెంటపాడు ఆర్ఐటీఐ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. గత ఏడాది ఈ-లెర్నింగ్ పేరిట డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ప్రపంచ బ్యాంకు నిధులు ఒకేషనల్ ట్రైనింగ్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాం (వీటీఐపీ) ద్వారా రూ.80 లక్షలు మంజూరు చేశారు. ఇప్పటికే ఉన్న అన్ని ట్రేడులకూ అవసరమైన అత్యాధునిక సాంకేతిక యంత్ర సామగ్రిని కొనుగోలు చేశారు. రూ.కోటిన్నర వ్యయంతో మరో రెండు షెడ్లు, నాలుగు తరగతి గదులు, అంతర్గత రహదారులు, రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక శిక్షణ సంస్థకు ప్రత్యేకంగా పరిపాలనా భవనం నిర్మాణానికి కేంద్రం రూ.41.5 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన కార్యాలయ నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. ఆర్ఐటీఐలోనే ఉంటూ చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వం పోస్టుమెట్రిక్ వసతిగృహాన్ని మంజూరుచేసింది. కోఫా, డీజిల్ మెకానిక్ ట్రేడులు కొత్తగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఇవి అందుబాటులోకి వస్తే మరో 47 సీట్లు పెరిగే అవకాశం ఉంది. పెంటపాడు ఆర్ఐటీఐలోనే మోటారు మెకానిక్, వెల్డింగ్‌లో శిక్షణ పొందుతున్న 63 మంది విద్యార్థులను ఇటీవలే విశాఖ పంపారు. అక్కడ సిమెన్స్ కంపెనీ ఇండో జర్మన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఐజీఐఏపీ) ఫోర్‌వీలర్, టూవీలర్ మరమ్మతులతోపాటు టిగ్, మిగ్ వెల్డింగ్‌పై నెల రోజులపాటు శిక్షణ ఇచ్చింది

# రోడ్డుపై ప్రయాణం...నరకం

విశాఖపట్టణం, జూలై 21, (న్యూస్ పల్స్)అసలే నగరానికి ఆనుకొని వెళ్తున్న జాతీయరహదారి అది. నిత్యం వాహనదారులు, పాదచారులతో అతి రద్దీగా ఉండే కూడలి కూడా. రహదారికి ఆనుకొని ఉన్న కొండవాలు ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. జాతీయరహదారి గుండా పోయే వాహనదారులు, ప్రయాణికులు అందరి కళ్ళు ఆభవనంపైనే ఉంటున్నాయి. ఇదీ జాతీయరహదారి హనుమంతువాక కూడలి సమీపంలో గల కొండవాలు ప్రాంతంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం పరిస్థితి. హనుమంతువాక సమీపంలో గల కొండవాలు ప్రాంతం అంచులో కొండచరియలు పడేవి. కొండవాలు ప్రాంతంలో ఉన్న నివాసాలు ప్రమాదకరంగా మారడంతో జివిఎంసి వాటికి రక్షణగా రిటర్నింగ్ వాలు కట్టేందుకు పనులు ప్రారంభించారు. నాలుగు నెలల ముందు మొదటి విడత పనులు సంపూర్తిగా ముగించింది. రెండో విడత పనులను కొద్ది రోజుల క్రితం ప్రారంభించింది. మొదట్లోనే కొండ అంచున ఉన్న నివాసాల్లో ఉండే వారిని ఖాళీ చేయించారు. రెండోవిడత పనుల్లో భాగంగా ఒక భవనాన్ని తొలిగించేందుకు జివిఎంసి అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ముందుగా భవనం శ్లాబ్‌ను తొలిగించేందుకు ప్రయత్నం చేశారు. కూలీలు దీనిని తొలిగించేందుకు ముందుకు రాకపోవడంతో దానిని విరమించుకున్నారు. ప్రస్తుతం కింది నుండే తొలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇళ్ళు జారిపడినా జాతీయరహదారి మీదకు రాకుండా పెద్ద సిమ్మెంటు దిమ్మలు తెచ్చి రోడ్డు అంచున ఉంచారు. కింది నుండి మట్టిని తొలిగించే క్రమంలో తొలిగించే క్రేన్‌పై పడుతుందోనని భయపడుతున్నారు. ఈ పనులు రాత్రిపూట సాగిస్తున్నారు. ఏదేమైనా ఈ భవనం తొలిగించేందుకు జివిఎంసి అధికారులకు, ఇంజినీర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది ఎటువంటి ప్రమాదం జరగకుండా మరిన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# నిరాశతో ముగిసిన మామిడి సీజన్



తిరుపతి, జూలై 21, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లాలో మామిడి రైతు పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారయ్యింది. పంటను కోసి అమ్ముకుందామంటే గిట్టుబాటు ధర రాదనే ఆందోళన. కోయకుండా వదిలేద్దామంటే పెట్టుబడి దక్కదనే భయం. ఈ సందిగ్ధం ఈ ఏడాది మామిడి రైతును సీజన్ ఆద్యంతం వెంటాడుతూనే ఉంది. ఇప్పటికీ 90 వేల టన్నుల పంట చెట్ల మీదే వుందని అంచనా. మామిడి కాయలను పల్ప్ ఫ్యాక్టరీలకు అమ్ముకోవాలని ప్రభుత్వం చెపుతోంది. తెలుగుదేశం నాయకులు తమ వారినే ముందుగా పిలిచి కొనుగోలు చేయాలని పల్ప్ ఫ్యాక్టరీల వారికి సిఫార్సు చేస్తోంది. సామాన్య రైతులను మాత్రం వారాల తరబడి వాహనాలను నిలబెట్టేయడంతో ఆరు బయటే మగ్గిపోయి కుళ్లిపోతున్నాయి. ఈ దశలో ఆ పంట తమకొద్దంటూ ఫ్యాక్టరీ యాజమాన్యాలు తిప్పి పంపేస్తున్నాయి. జిల్లాలోని రైతులు మామిడి వైపు మొగ్గు చూపారు. పంట బాగా వస్తే గిట్టుబాటు ధర వస్తుందని ఆశపడ్డారు. జిల్లాలో 96వేల హెక్టార్లలో మామిడి సాగవుతోంది. తోతాపురి అత్యధికంగా 53శాతం, బేనీషా 25శాతం, నీలమ, మల్లిక, సింధూరా, కాలేపాడు, రుమాని రకాలు 22 శాతం పంట వేశారు. గతేడాదికన్నా ఈ ఏడాది సీజన్ ఆలస్యంగా ప్రారంభమైనా దిగుబడి, నాణ్యత బాగానే వున్నా రైతుకు మాత్రం నిరాశే మిగులుతోంది. ఈ ఏడాది మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వం కిలో తోతాపురికి మద్దతు ధర రూ.7.50 ప్రకటించింది. గ్రామస్థాయి అధికారులు జారీ చేసే పర్మిట్లతో రైతులు గుజ్జు పరిశ్రమలకు మామిడిని తరలిస్తున్నారు. అయితే జిల్లాలో 56 గుజ్జు పరిశ్రమలు ప్రైవేట్‌వి ఉన్నా, వాటిలో కేవలం సగం మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు సైతం రోజుకు 6-7 టన్నుల మామిడిని మాత్రమే ప్రాసెసింగ్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. దీంతో కాయలు కొనుగోలు చేయలేమని కొన్ని పల్ప్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు బోర్డులు పెట్టేస్తున్నాయి. మరికొన్ని ఫ్యాక్టరీలు తెలుగుదేశం పార్టీ నాయకులు సిఫార్సు చేసిన వారి నుంచి కొనుగోలు చేస్తూ.. సామాన్య రైతులను రోడ్ల మీదే ఉంచేస్తున్నారు. దీంతో వాహనాల్లోనే పండ్లు కుళ్లిపోతున్నాయి. ఆ తరువాత ఆ పండ్లు తమకు పనికి రావని కొనుగోలు చేయబోమని తిప్పి పంపేస్తున్నారు. బంగారుపాళ్యం, తవణంపల్లి, ఐరాల, పూతలపట్టు, పులిచెర్ల, సదుం, సోమల మండలాల్లో ఎక్కువగానూ, మిగిలిన మండలాల్లో తక్కువగానూ తోటల్లోనే కాయలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. దాదాపు 90 వేల టన్నుల పంట చెట్లలోనే మాగిపోతోంది. పూర్తిస్థాయిలో గుజ్జు పరిశ్రమలు ఈ మామిడిని కొనుగోలుచేస్తేనే మామిడి రైతుకు కొంతైనా ఊరట లభిస్తుంది. పరిశ్రమల శాఖ మంత్రి జిల్లాలో ఉన్నా ఒక్క పల్ప్ ఫ్యాక్టరీ కూడా ప్రభుత్వం తరపున లేదు. మామిడి పంటను వేసుకోవాలని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మార్కెటింగ్ చూపించకపోవడం రైతులకు శరాఘాతంగా మారింది. ప్రభుత్వ పరిశ్రమలు లేకపోవడంతో ప్రయివేట్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా ధరను శాసిస్తున్నాయి. కేజీ మామిడిపండ్లను రెండు రూపాయలకూ కొనే పరిస్థితి లేదు. కార్పొరేట్ కంపెనీలు ఈ రంగంలో ఉండడంతో దోపిడీకి హద్దూపద్దూ లేకుండా పోయింది.

# తిరుమలలో ఆకేషియా చెట్ల తొలగింపు

తిరుమల, జూలై 21, (న్యూస్ పల్స్)లియుగ వైకుంఠం తిరుమల?ఇక్కడ కొలువైన శ్రీనివాసుని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు నిత్యం వస్తుంటారు. దేవుని దర్శనంతోపాటు, ఇట్టే కట్టిపడేసే ప్రకృతి రమణీయమైన దృశ్యాలు తిరుమల గిరుల సొంతం. టిటిడి పరిధిలోని శేషాచల అడవుల్లో కొండలవాలుగా పరచుకుని ఉన్న పచ్చదనం, అహ్లాదకరమైన వాతావరణం మధురానుభూతిని మిగులుస్తుంది.శేషాచలం అడువులకు సంబంధించి టిటిడి పరిధిలో 3వేల హెక్టార్ల విస్తీర్ణం ఉంది. ఇందులో అనేక రకాల మొక్కలు ఉన్నాయి. అయితే మొక్కల పెంపక విధానాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఇటీవలి కాలంలో అనేక మార్పులు తీసుకువస్తుంది .ఈక్రమంలోనే టిటీడీ పరిధిలోని 2వేల ఎకరాలలో విస్తరించి ఉన్న అకేషియా చెట్లును తొలగించాలని నిర్ణయించారు. తుమ్మ జాతికి చెందిన ఈమొక్క కారణంగా భూసాంద్రత దెబ్బతింటున్నట్లు స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు తన పరిశీలన ద్వారా నిర్ధారించింది. భూమిలో ఆమ్లాల శాతం ఈ మొక్కల కారణంగా పెరుగుతున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని టిటిడి దృష్టికి తీసుకువెళ్లారు.తిరుమల గిరులపై పసుపచ్చని వర్ణపు పూలతో చూడటానికి ఆకర్షణగా ఉండే ఈ అకేషియా తుమ్మ చెట్లను విడతల వారిగా తొలగించి వాటి స్థానంలో జీవ వైవిధ్యానికి నష్టం కలిగించని మొక్కలను నాటాలన్న ప్రణాళికలను టిటిడి రూపొందించింది. పదేళ్ళలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. తొలగించనున్న అకేషియా చెట్ల స్థానంలో స్వామి కైంకర్యాలకు ఉపయోగించేందుకు వీలుగా శ్రీగంధంతో పాటు ఇతర చెట్లను నాటనున్నారు. ఇప్పటికే 10 రకాలకు పైగా మొక్కలను ఎంపిక చేసి ఉంచారు.

# విలీనమేనా... మిత్రత్వమా

విజయవాడ, జూలై 21, (న్యూస్ పల్స్)లుగుదేశం పార్టీ అన్నది చరిత్రలో మిగిలిపోతుందా. ప్రజారాజ్యం బాటన నడచి అది కూడా మరో జాతీయ పార్టీ అయిన బీజేపీలో విలీనం అయిపోతుందా అంటే సమాధానం వెంటనే చెప్పడం కష్టమే. పరిస్థితులు చూస్తే మాత్రం అలాగే కనిపిస్తున్నాయి. బీజేపీ తెలివిగానే జనసేనను తన వెంట తెచ్చేసుకుంది. చంద్రబాబుని ఏపీ రాజకీయాల్లో ఒంటరిని చేసింది. పొత్తులు ఎత్తులు జాంతా నై అని కూడా ఖరాఖండీగా చెప్పేసింది. దాంతో మరో మూడేళ్ళలో వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే టీడీపీ పోటీ చేయాల్సిన అగత్యం ఏర్పడుతోంది. అదే కనుక జరిగితే ఆత్మహత్యా సదృశ్యమే అన్న సంగతి చంద్రబాబు కంటే తెలిసిన వారు ఎవరూ లేరు.ఇదే పాయింట్ ని పట్టుకుని వైసీపీ మంత్రి కొడాలి నాని చంద్రబాబుని టార్గెట్ చేశారు. ఏపీలో వైసీపీని ఒంటరిగా ఎదుర్కోలేని టీడీపీ బీజేపీతో విలీనం అవుతోందని ఆయన హాట్ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని బాంబు కూడా పేల్చారు. ఢిల్లీ స్థాయిలో ఏం జరుగుతోందో, ఎవరెవరి దగ్గర రాయబేరాలు సాగుతున్నాయో కూడా తనకు తెలుసు అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలే చేశారు. అంతకంటే కూడా చంద్రబాబుకు వేరే ఆప్షన్ కూడా లేదంటూ ఎకసెక్కమాడారు కూడా. లోకేష్ ఎటూ పనికిరాడని, పొత్తుకు బీజేపీ జనసేన ఒప్పుకోవని అందుకే చంద్రబాబు ఇలా విలీనం బాట పట్టారని అంటున్నారుతెలుగుదేశం పార్టీ నాతోనే పుట్టింది, నాతోనే పోతుంది అని ఎన్టీయార్ ఆనాడు చెప్పారు. కానీ అల్లుడు చంద్రబాబు కావడంతో దాన్ని ఇంతకాలం దాకా నెట్టుకువచ్చారు. తనకు వారసుడు బాలయ్యే అని ఎన్టీయార్ అన్నా, మరో దశలో లక్ష్మీపార్వతి వైపు మొగ్గు చూపినా కూడా అన్న గారి వారసుడు చంద్రబాబే అని టీడీపీ రాజకీయ చరిత్ర నిరూపించింది. ఇక మామకు తానుంటే తనకు ఎవరున్నారని చంద్రబాబు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే శూన్యమే కనిపిస్తోంది. దానికి కారణాలు చంద్రబాబు ఎవరినీ నమ్మకపోవడం, నందమూరి కుటుంబాన్ని పక్కన పెట్టడం వంటివెన్నో ఉన్నాయి. ఇక లోకేష్ కి అంత సత్తా లేదని బాబుకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు అన్నింటికీ మించి రాజకీయ చరమాంకంలో ఉన్నబాబుకు 2024 ఎన్నికలు అత్యంత కీలకం. అందుకే ఆయన ఆలోచనలు ఎలా అయినా సాగవచ్చు అన్న విశ్లేషణలు అయితే ఉన్నాయి.అప్పట్లో ఏపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఒక మాట తరచూ అనేవారు. టీడీపీతో పొత్తు ప్రసక్తే లేదు. ఒకవేళ వారు తమతో కలసి రావాలి అనుకుంటే మాత్రం ఆ పార్టీని విలీనం చేయాల్సిందే అని కూడా గట్టిగా చెప్పేవారు. బహుశా బీజేపీ పెద్దల మదిలో ఉన్న మాటనే ఆయన అలా పలికి ఉండవచ్చు అంటున్నారు. కొంతకాలమైనా చేతిలో ఉంటుంది. చంద్రబాబు మీద కేసులు లాంటి భయాలు అసలు ఉండవు. జీవితంలో ఒకసారి అయినా లోకేష్ ని సీఎంగా చూసుకునే వీలు కూడా కలగవచ్చు. బీజేపీకి కూడా ఇది లాభదాయకమే అంటున్నారు. ఒకవేళ టీడీపీ కాదన్నా 2024 తరువాత మళ్ళీ ఓటమి ఎదురైతేఆ పార్టీ ఉంటుందో ఉండదో కాబట్టి విలీనమే బెటర్ అన్న మాట అయితే ఉంది అంటున్నారు.సీక్రెట్‌ని కొడాలి నాని ఎలా లాగారో కానీ ఇది నిజమైన వార్త అయితే మాత్రం టీడీపీ చరిత్ర పుటలలోనే ఇక చూసుకోవాలేమో

# ఇంకా దొరకని రేప్ నిందితుల ఆచూకీ

## అంజనం వేస్తున్న పోలీసులు

విజయవాడ, జూలై 21, (న్యూస్ పల్స్)గుంటూరు జిల్లా సీతానగరంలోని కృష్ణానది పుష్కరఘాట్ లో నెల రోజుల క్రితం జరిగిన సామూహిక అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు ఎంతగా ఉపయోగించినా పోలీసులకు దొరకకుండా చక్కర్లు కొడుతున్నారు. తాడేపల్లిలోని అన్ని అనుమానిత ప్రదేశాలలో జల్లెడ పట్టినా ఫలితం మాత్రం శూన్యం? ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగానే ఉంది. దీంతో పోలీస్ ఉన్నతాధికారుల ఒత్తిడితో కింది స్థాయి సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.గుంటూరు జిల్లా సీతానగరం సామూహిక అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు వెంకటరెడ్డి, కృష్ణ పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతూ? పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో నిందితులను మూడు రోజులలో పట్టుకుంటామంటూ? పోలీసులు సవాల్ విసిరారు. సవాల్ ? సవాల్ గానే ఉండి పోయింది కానీ ప్రధాన అనుమానితుల జాడ కూడా కనిపెట్టలేక పోయారు తాడేపల్లి పోలీసులు.ఇప్పటికే పోలీసులు అనుమానిత ప్రాంతాలు జల్లెడ పట్టేశారు. అంతేకాకుండా సీతానగరం, తాడేపల్లిలో ఉన్న మనుషులు సంచరించని ప్రదేశాలను సైతం అడుగడుగునా వెతికారు. అయినా అనుమానితుల జాడ మాత్రం పసికట్టేకపోయారు. అయితే అనుమానితులతో నిత్యం మద్యం సేవిస్తూ?ప్రతి విషయంలో వారికి అండ దండలను ఇస్తున్న తాడేపల్లిలోని కింది స్థాయి సిబ్బందికి అనుమానితుల జాడ తెలిసే ఉంటుందని వెంకటరెడ్డి, కృష్ణల ప్రధాన సన్నిహితులు కొంతమంది అనుకుంటూ ఉ ఒడటం విశేషం. అయితే ఇప్పటికే గుంటూరు జిల్లా, విజయవాడ పోలీసులు సంయుక్తంగా గంజాయి, బ్లేడ్ బ్యాచ్ గ్యాంగ్ ల కు చెందిన 250 మందిని పోలీసులు విచారించారు.అయినా నిందితుల ఆచూకీ దొరకలేదు.ఈ ఘటన జరిగి 30 రోజులు గడుస్తున్నా కేసు నత్తనడకన సాగుతోంది. అనుమానితుల కోసం తాడేపల్లి, సీతానగరం బ్లేడ్ బ్యాచ్, గంజాయి సేవించే వారి లిస్ట్ తీసుకుని పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా గాలిస్తున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి ఆరు ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేయడంతోపాటు క్రైం ఇన్వెస్టిగేషన్ లో అనుభవం ఉన్న పోలీస్ అధికారులతో మరో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినా ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది.ఇదిలా ఉంటే పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంత ఉపయోగించినా ఫలితం లేకపోవడంతో పోలీసులు మూఢనమ్మకాలపై ఆసక్తి చూస్తున్నారు. ప్రధాన అనుమానితులలో ఒక వ్యక్తి పోలీసులను మూఢనమ్మకాల వైపు మళ్ళించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తాడేపల్లి పోలీసులు గుంటూరు జిల్లా వినుకొండలోని ఓ అంజనం వేసే వ్యక్తి వద్దకు వెళ్ళితే? సీతానగరం అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు కృష్ణ, వెంకటరెడ్డి జాడ తెలుస్తుంది అని వినుకొండ తీసుకువెళ్ళాడు. అయితే అంజనం వేసే వ్యక్తి అప్పటికే చనిపోయాడని స్థానికులు పోలీసులకు చెప్పడంతో కంగుతిన్న పోలీసులు నిరుత్సాహంతో వెనుతిరిగి తాడేపల్లి పోలీస్ స్టేషనుకు చేరుకునట్లు తెలుస్తోంది.అయితే ఆ అనుమానితుడు పోలీసులకు జాడ తెలిపేందుకు తీసుకువెళ్ళాడా? లేక తప్పు దొవపట్టిస్తున్నాడా?. అని స్టేషన్ కు వచ్చిన తరువాత అలోచిస్తు?.. పోలీసులు తలల పట్టుకున్నట్లు సమాచారం. మరోవైపు ఈ కేసులో నిందితులకు తాడేపల్లి పోలీస్ స్టేషన్లు లో హోంగార్డులకు మంచి సంబంధాలు ఉండటం వల్లన ఎప్పటికప్పుడు సమాచారం జారవేయడం వల్లన ప్రధాన అనుమానితులు తేలిగ్గా తప్పించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.ఏది ఏమైనా పోలీస్ ఉన్నతాధికారులు ఎంత ప్రత్యేక దృష్టి పెట్టినా?. స్టేషన్ సిబ్బంది సపోర్ట్ చేయలేక పోవడం వల్లనే ప్రధాన అనుమానితులను పట్టుకోవడంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే మరో పక్క పోలీసులు అనుమానితులు సెల్ ఫోన్ కాల్ లిస్ట్ అధారంగా రెండు సంవత్సరాల క్రితం ఎవరెవరితో మాట్లాడారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.తాజాగా రెండు రోజు క్రితం తెలంగాణ భద్రాచలంకు రెండు ప్రత్యేక బృందాలు వెళ్ళి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకువచ్చి రెండు రోజులు విచారించినట్లు తెలుస్తోంది? అతని వద్ద నుంచి కూడా ఎలాంటి సమాచారం రాకపోవడంతో తిరిగి పంపేసినట్లు సమాచారం. మరోపక్క ప్రధాన అనుమానితుల సన్నిహితులు కఠారి గోపి, సురేష్, రాజేష్ అలియాస్ అరిటి పండు ఈ ముగ్గురిని పోలీసులు తనదైన శైలిలో విచారించి వదిలిపెట్టినట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురు అనుమానితులు చెప్పిన విధంగా కేసు విచారణ ఏ మాత్రం ముందుకు సాగకపోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.ఇప్పటికీ గుంటూరు జిల్లా పోలీసులతో పాటు విజయవాడ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీఎస్ పోలీసులు, ఐడి పార్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఇద్దరు అనుమానితుల కోసం గాలించడంతో పాటు నిందితుల ఇళ్ళవద్ద ప్రత్యేకంగా మఫ్టిలో ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ పరిసర ప్రాంతంలో గమనిస్తూ ఉ ఒడటం గమనార్హం. ఇదిలా ఉంటే సీయం జగన్ మోహన్ రెడ్డి ఇంటికి సమీపంలోనే మహిళలకు భద్రత లేదని అలాంటప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత ఎక్కడ కల్పిస్తారని వివిధ రాజకీయ పార్టీలతో పాటు మహిళల సంఘాలు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికైనా పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకుని ప్రధాన అనుమానితులను పట్టుకుని బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వం ప్రతిష్ఠ ను కాపాడాల్సిన భాద్యత పోలీసుల పైన ఎంతైనా ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# గల్లంతైన మత్స్యకారులు క్షేమం

శ్రీకాకుళంజూలై 21, (న్యూస్ పల్స్ సముద్రంలో గల్లంతైన మత్స్యకారులు క్షేమం వున్నారని అధికారులు దృవీకరించారు. అండమాన్ తీరంలో బోటును గుర్తించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, అధికారులకు, ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బందికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధన్యవాదాలు తెలియజేపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు, ఇండియన్ కోస్ట్ గార్డ్ ని సమన్వయం చేసుకొని నిన్నటి సాయంత్రం నుండి గాలింపు చర్యలు ముమ్మరం చేయగా నిన్న రాత్రి అండమాన్ తీర ప్రాంతానికి దగ్గరలో ఆ బోటును గుర్తించామని, అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు అధికారికంగా ధ్రువీకరించారు. ఆ బోటును మరొక బోట్ సాయంతో ఈ రోజు సాయంత్రానికి చెన్నై తీరప్రాంతానికి తీసుకొని వస్తున్నట్టు, బోటులో ఉన్నవారందరూ క్షేమంగా ఉన్నారని వారి కుటుంబ సభ్యులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించే నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని ఇది అనేక సందర్భాలలో రుజువైందని, పాకిస్తాన్ లో చిక్కుకున్న మత్స్యకారులను విడిపించి సందర్భంలో కానీ... బంగ్లాదేశ్లో చిక్కుకున్న మత్స్యకారులను విడిపించి సందర్భంలో గానీ... మత్స్యకారులకు ఏ సమయంలో ఎలాంటి ఇబ్బంది కలిగిన తక్షణమే స్పందించే ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారుల అదృష్టమని, మత్స్యకారుల కష్టాలు తెలిసిన వాడు, మత్స్యకారుల జీవితాలు అభివృద్ధి చేయాలన్న గట్టి తలంపుతో ఉన్న నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి అని ఆయనకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అలాగే విషయం తెలుసుకున్న వెంటనే గాలింపు చర్యలు ముమ్మరం చేసి బోటును గుర్తించిన ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బందికి మత్స్యకారుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.

# కేంద్ర గెజిట్ గొడ్డలి పెట్టులాంటిది

## మైసూరా రెడ్డి



కడప జూలై 21, (న్యూస్ పల్స్) కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ హంద్రీనివా, గాలేరు నగరి తెలుగు గంగ లాంటి రాయలసీమ ప్రాజెక్టులకు గొడ్డలి పెట్టు లాంటిదని మాజీ మంత్రి మైసూరా రెడ్డి అన్నారు. గెజిట్ ను ఆహ్వానించే ముందు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాల్సింది. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణ, గోదావరి నది మేనేజ్మెంట్ బోర్డులను వేరు వేరుగా ఏర్పాటు చేశారు. నదీ యాజమాన్య బోర్డుల పరిధిని నిర్దేశించి చట్ట బద్ధత కల్పించక పోతే అవి నిరర్థక ఆస్తులుగా మిగిలిపోతాయని మాజీ సీఎంకు, ప్రస్తుత సీఎం కు పలుమార్లు విజ్ఞప్తి చేసాం. కానీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తరలిస్తే మిగులుబాటు అయ్యే కృష్ణ జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయిస్తూ జిఓ ఇవ్వాలని మాజీ సీఎం చంద్రబాబు ను జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్ ఆ జిఓ ఇవ్వలేదు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని కేటాయించి చట్టబద్ధత కల్పించే విషయంలో అప్పటి సీఎం, నేటి సీఎం ఇద్దరు విఫలమయ్యారని అయన విమర్శించారు.పట్టి సీమా ప్రాజెక్టు ద్వారా ఆదా అయిన నీటిని రాయలసీమ ప్రాజెక్టు లకు కేటాయించి ఉంటే ప్రాజెక్టులు ఆమోదం లేనివి అనే అపవాదు పొందేవి కాదు. రాష్ట్ర విభజన తర్వాత ఇష్టం వచ్చినట్లు విద్యుత్ కేంద్రం నుండి నీటిని తోడి శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేస్తుంటే ఆంధ్రా పాలకులు ఎమ్ చేస్తున్నారు..? గతంలో గోదావరి నదీ జలాలపై వివాదాలను కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యంమంత్రులు చర్చించుకుని పరిష్కారంచుకున్నారు. నేడు ఎందుకు రెండు రాష్ట్రాల సీఎం లు చర్చించుకోకుండా ఎందుకు మిన్నకుంటున్నారు.? నదీ జలాల అంశంపై ఇరు రాష్ట్రాల సీఎంలు చర్చించుకోకుండా రాజకీయ లబ్ది కోసం ఘర్షణ పడి తమ పిలకలను కేంద్రం చేతిలో పెట్టారు. గ్రేటర్ రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేకంగా ఒక ప్రభుత్వం ఉండి ఉంటే రాయలసీమ ప్రజలకు ఇంత అన్యాయం జరిగి ఉండేదా..? అని అయన ప్రశ్నించారు.

# పవన్ కళ్యాణ్ ని చూడాలనే కోరిక తీరకుండానే కన్నుమూసిన చిన్నారి

నెల్లూరు జూలై 21, (న్యూస్ పల్స్) బోన్ కాన్సర్ తో బాధపడుతున్న చిన్నారి యశస్విని పవన్ కళ్యాణ్ మావయ్యని చూడాలనే చివరి కోరిక తీరకుండానే కన్నుమూసింది. ఈ సంఘటన నెల్లూరు గ్రామీణ నియోజవర్గ పరిధిలోని నెల్లూరు భగత్ సింగ్ కాలనీ లో జరిగింది. బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారి యశస్విని సినీ నటులు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మావయ్యను చూడాలనే కోరికతో ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు చెప్పగా తెలుస్తుంది.

నెల్లూరు గ్రామీణ నియోజవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరు, భగత్సింగ్ కాలనీకి చెందిన చిన్నారి యశస్విని బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నప్పటికీ పవన్ కళ్యాణ్కు సంబంధించిన అనేక సినిమాలు చూడడంతో, ఆయన్ను ప్రత్యక్షంగా చూడాలని ఆమె తల్లిదండ్రులను స్నేహితులతోనూ చెబుతుండేది అని స్థానిక ప్రజలు వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలో తను నా చివరి కోరిక గా సినీ నటులు పవన్ కళ్యాణ్ మావయ్యను చూడాలని కలవరిస్తూనే కన్నుమూసింది. ఈ విషయం తెలిసిన స్థానికులు చిన్నారి కోరిక తీరకుండానే తుది శ్వాస విడవడం బాధాకరమని తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. చిన్నారి యశస్వినీ కన్నుమూయడంతో చిన్నారి కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు.

# కడపకు తరలుతున్నా బాక్సైట్ ఖనిజం

## వై.వీ.సుబ్బారెడ్డి కుమారుడి స్నేహితుడైన లవ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఖనిజ దోపిడీ

## మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

గుంటూరు జూలై 21, (న్యూస్ పల్స్) విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాల సరిహద్దుప్రాంతంలో ప్రభుత్వపెద్దల అండదండలతో కొందరు లాటరైట్ ముసుగు లో బాక్సైట్ ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారని, ఆ వ్యవ హారంపై గిరిజనులకు మద్ధతుగా టీడీపీ వివిధరకాల పద్ధతుల్లో ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశంప్రభుత్వ హయాంలో మైనింగ్ జరిగిందని, వైసీ పీ శాసనసభ్యుడే ఈ ప్రభుత్వానికి లేఖరాశారని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మైనింగ్ కు అనుమతులిచ్చింది తప్ప, టీడీపీ ఏనాడూ ఎవరికీ అనుమతులుఇవ్వడంగానీ, మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడం గానీచేయలేదని, జరుగుతున్న మైనింగ్ నుకూడా చంద్రబాబు ప్రభుత్వం నిలిపివే యించిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాకే ముఖ్యమం త్రి ఆధ్వర్యంలో ఆయన బంధువులే మన్యంపై పడి విలువైన ఖనిజసంపదను లూఠీచేస్తున్నారని ఆనంద్ బాబు మండి పడ్డారు. వై.వీ.సుబ్బారెడ్డి కుమారుడి స్నేహితుడైన లవ్ కుమార్ రెడ్డి అక్కడే ఉండి స్వయంగా మైనింగ్ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగిస్తున్నాడన్నారు. టీడీపీ ఆధ్వర్యంలోని నిజనిర్ధారణకమిటీ బృందం మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిందని, నరికినచెట్లను, ఖనిజరవాణాకోసం వేసినరోడ్డుని, గిరిజనులు అనుభవిస్తున్న నరకయాతనను తాము కళ్లారా చూడటం జరిగిందన్నారు. మైనింగ్ ప్రాంతాలన్నీ పరిశీలించి తిరిగివచ్చేటప్పుడు తమను పోలీసులు అడ్డుకున్నారని, వెళ్లేటప్పుడు అడ్డగించని పోలీసులు, తిరిగి వచ్చేవారిని ఆపడం ఏమిటని మాజీమంత్రి ప్రశ్నించారు. తాము చూసిన వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలని, ప్రెస్ మీట్ నిర్వహించాలని తాముభావిస్తే, అవేమీ చేయడానికి వీల్లేదని పోలీసులు నిలువరించారన్నారు. మీడియాతో మాట్లాడినా, అక్కడున్నా కేసులుపెడతామని తమను పోలీసులు బెదిరించారన్నారు. వాస్తవాలు బయటకు వస్తాయని ఈప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ ఎందుకంతలా



భయపడుతున్నారని ఆనంద్ బాబు నిలదీశారు. మైనింగ్ పేరుతో పర్యావరణానికి తలపెట్టి న ముప్పుపై, అడ్డూ ఆపులేకుండా సాగుతున్న మైనింగ్ పై , గిరిజనుల ఉనికికే హానికలిగేలా సాగుతున్న చర్యలపై, కేంద్రపర్యావరణ శాఖకు, జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ను రోడ్డుకోసం దారుణంగా నరికేశారన్నారు. గిరిజనతండాలకు రోడ్లువేసే నెపంతో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులను దుర్వినియోగంచేశారని, భారీయంత్రాలతోభారీరోడ్లు వేశారన్నారు. ఇంత జరుగుతున్నా, కేంద్రఅటవీ శాఖ అధికారులు, పర్యావరణ విభాగం వారు ఏంచేస్తున్నారని మాజీమంత్రి నిలదీశారు. వేలకోట్ల విలువైన ఖనిజసంపదను తూర్పుగోదా వరి నుంచి కడపకు భారీ లారీల్లో తరలిస్తున్నా, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ది ఫారెస్ట్ అధికారి ఏంచేస్తున్నాడన్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా,అడ్డగోలుగా సాగిస్తున్న ఖనిజసంపద లూఠీ వ్యవహారంలో అన్నివిభాగాలఅధికారుల ప్రయమేం ఉందనితమకుఅనిపిస్తోందన్నారు. కింది స్థాయిలో ఉన్న అధికారులంతా అక్రమమైనింగ్ లో కుమ్మ క్కవ్వబట్టే, అక్కడజరిగే దోపిడీ వివరాలు బయటి ప్రపంచానికి తెలియడం లేదన్నారు. అధికారులు నేడు ముఖ్యమంత్రి అండదండలతో దోపిడీకి సహకరించినా, రేపుకచ్చితంగా కోర్టుబోనులో నిలబడి సమాధానం చెప్పాల్సిన రోజు వస్తుందని మాజీమంత్రి తేల్చిచెప్పారుఅటవీశాఖ అధికారులు, పర్యావరణ విభాగంవారు, రాష్ట్రస్థాయి అధికారులు కచ్చితంగా న్యాయస్థానాలకు సమాధానంచెప్పాలని అయన అన్నారు.

# నిరుద్యోగులను నిలువునా ముంచిన జగన్ రెడ్డిపైనే కేసులు పెట్టాలి

## ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు

అమరావతి జూలై 21, (న్యూస్ పల్స్ ఉద్యోగాలు ఇవ్వాలని నిరసన తెలిపిన విధ్యార్థులు, నిరుద్యోగులపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య అని ఎమ్మెల్సీ మంతెనల సత్యనారాయణరాజు అన్నారు. ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి చూపమంటే అక్రమ కేసులు పెడతారా? తాము అధికారంలోకి వస్తే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ చెప్పారు. ఆ ఇచ్చిన హామీనే నెరవేర్చమని నిరుద్యోగులు అడుగుతున్నారు తప్ప, వారేమైనా జగన్ ముఖ్యమంత్రి పదవి తమకు కావాలని అడుగుతున్నారా? లేక ఆయన అక్రమంగా సంపాదించుకున్న రూ. 43 వేల కోట్ల ఆస్తులు కావాలని అడుగుతున్నారా? వారు అడిగేది ఉద్యోగాలే కదా. మరి ఎందుకు వారిపై అక్రమ కేసులు? కేసులు పెట్టాల్సింది విధ్యార్థులు, నిరుద్యోగులపై కాదు, ఇచ్చిన హామీ అమలు చేయకుండా మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ పైనే కేసులు పెట్టాలని అయన అన్నారు.. ముఖ్యమంత్రికి తాడేపల్లి తమ ఇంటి చుట్టుపక్కల ఉన్న ఇళ్లను కూల్చటంపై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీపై లేదు. ఉన్న ఖాళీలు భర్తీ చేయటానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటి? చెప్పిన హామీ నెరవేర్చమంటే చేతులకు సంకెళ్లేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. కేసులు పెట్టి అరెస్ట్ చేస్తే వారు పోరాటం ఆపుతారా? కష్టపడి చదువుకుంది ఉద్యోగాలు సాధించడానికా? లేక జైళ్లలో కూర్చోడానికా? ఎంతో మంది నిరుద్యోగులుఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లి శిక్షణ పొంది వచ్చారు, నిరుద్యోగులనుజగన్ రెడ్డి నిలువునామోసం చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జగన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు నమ్మక ద్రోహం చేశారు. రైతులు వర్షం కోసం ఎదురు చూసినట్టు రాష్టంలోని ఉన్న ప్రతి నిరుద్యోగి ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. జగన్ రెడ్డి విడుదల చేసిన చేసిన జాబ్ క్యాలెండర్ ని వెనక్కి తీసుకుని 2.30 లక్షల ఉద్యోగాల భర్తీకి కొత్త క్యాలెండర్ విడుదల చేయాలి. నిరుద్యోగులు, విధ్యార్థు లపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని అయన డిమాండ్ చేసారు.

# ఆనందయ్య ఆయుర్వేద మందు దివ్య ఔషధం

## పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్

నెల్లూరు జూలై 21, (న్యూస్ పల్స్)కరోనా కష్టకాలంలో ఆనందయ్య ఆయుర్వేద మందు కరోనా నియంత్రణకు దివ్యౌషధంలా పనిచేస్తుందని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మురళీ మోహన్ రాజు పేర్కొన్నారు.బొనిగి ఆనందయ్య సేవా ట్రస్ట్ సౌజన్యంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని బుజబుజ నెల్లూరు లోని శివాజీ కాలనీ, రాజుల వీధి నందు ఆనందయ్య ఆయుర్వేద మందు ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ప్రస్తుత కరోనా కష్ట కాలంలో ఆనందయ్య ఆయుర్వేద మందు దివ్య ఔషదంలా ఉపయోగ పడింది. ఈ రోజు దేశ వ్యాప్తంగా నిరుపేద దగ్గర నుండి ధనవంతుని వరకు ఎంతో మందికి ఉచితంగా మందు పంపిణీ చేసిన ఆనందయ్య ఎంతో అభినందనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మీడియా ఇంచార్జ్ దగ్గుపాటి రాధాకృష్ణ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అన్నట్లు ఆనందయ్య ఆయుర్వేద మందు మనిషికి ఆయువుపట్టులా ఉపయోగపడింది అని ఆనందయ్య సేవలను కొనియాడారు. గతంలో ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుండి బయటపడ్డామని, కరోనా వస్తుందని భయభ్రాంతులకు లోనుకాకుండా ధైర్యంగా మానవ మనుగడ సాధించాలని సూచించారు. కరోనా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ ,పరిశుభ్రతతో కరోనాను తరిమి తరిమి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మణరాజు, కె.జయరామరాజు, ఎస్. ప్రభాకర్ రాజు,కె.నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత వేడుకగా ఛత్రస్థాపనోత్సవం

తిరుమల, జూలై 21, తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించారు. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు

# రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కాకాణి శ్రీకారం

నెల్లూరు జూలై 21, (న్యూస్ పల్స్) రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆదోని గోవర్ధన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు సంబంధించిన సమస్యలతో పాటు, అన్ని రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. ప్రతి వారంలో ఒక రోజు మండల కేంద్రంలో, గ్రామాల వారీగా రెవెన్యూ సమస్యలను గుర్తించి, పరిష్కరిస్తాం అని తెలిపారు.రాబోవు 3 నెలల కాలంలో నియోజకవర్గంలోని చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు, రికార్డులలో పొరపాట్లు సరిదిద్ది ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేస్తామన్నారు .సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతోపాటు, ఇతర సమస్యలను గుర్తించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## నూతన ఏఎంసి ఛైర్మన్, పిఎసిఎస్ ఛైర్మన్ లకు ఆనం అభినందన

నెల్లూరు జూలై 21, (న్యూస్ పల్స్) నెల్లూరు జిల్లా, రాపూరు మార్కెటింగ్ ఛైర్మన్ మరియు సైదాపురం పిఎసిఎస్ ఛైర్మన్గా ఎన్నిక కాబడిన నోటి రమణారెడ్డి, కరణం శ్రీనివాసులు నాయుడు ను అభినందించారు.రాపూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా పునర్నియామకం కాబడిన నోటి రమణారెడ్డి మరియు సైదాపురం పి ఎ సి ఎస్ నూతన అధ్యక్షులు గా నియమించబడిన కరణం శ్రీనివాసులునాయుడు.. నెల్లూరులోని “ఆనం నివాసం” వద్ద మాజీ మంత్రివర్యులు వెంకటగిరిశాసనసభ్యులు ఆనంరామనారాయణ రెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ పూల బొకేలు, శాలువాలతో సత్కరిం చారు.ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి వారిని అభినందిస్తూ రైతు సమస్యల పరిష్కారం పై నూతన కమిటీలు మరింత సమర్ధవంతంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అయితే గ్రామాభివృద్ధే దేశ అభివృద్ధి అని చెప్పుటకు రైతులే నిదర్శనమన్నారు. అటువంటి రైతులను వారి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వాల సహకారం అభినందనీయమన్నారు. రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## బ్యాచ్ లుగా గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ

### జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు

నెల్లూరు జూలై 21, (న్యూస్ పల్స్)జిల్లాలో ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు ఈ నెల 22 వ తేది నుండి 5 బ్యాచ్ ల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ శేఖర్ బాబు పేర్కొన్నారు. నెల్లూరులో ఈ మేరకు ఆయన సర్పంచుల శిక్షణకు సంబంధించి వివరాలను ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.పంచాయతీ రాజ్ శాఖ మరియు స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒక్కో సర్పంచి కి 3 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 937 మంది సర్పంచ్ లు ఎన్నికవ్వగా, వారిలో ఎక్కువ జనాభా ఉన్న 132 గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు విస్తరణ శిక్షణా సంస్థ, గుంటూరు జిల్లా బాపట్ల నందు శిక్షణ ఉంటుందని తెలియజేశారు. మిగిలిన 805 మంది సర్పంచ్ లకు జిల్లాలో 5 డివిజన్ లలో గుర్తించిన వేదికలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో కావలి డివిజన్ లోని సర్పంచ్ లకు ఆర్.యస్.ఆర్. ఇంటర్నేషనల్ హై స్కూలు, కావలి నందు, నెల్లూరు డివిజన్ లోని సర్పంచ్ లకు హరిత టూరిజమ్ హోటల్, నెల్లూరు, గూడూరు డివిజన్ లోని సర్పంచ్ లకు నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, గూడూరు , ఆత్మకూరు డివిజన్ లోని సర్పంచ్ లకు గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్, ఆత్మకూరు, నాయుడు పేట డివిజన్ లోని సర్పంచ్ లకు మహాత్మా గాంధీ ఎ.పి.బి.సి రెసిడెన్సియల్ స్కూల్, డి.వి. సత్రం నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకుగాను 20 మంది మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కర్నూలు నగర మేయర్



కర్నూలు :: జూలై 21: (విభారె న్యూస్ )::కర్నూలు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సి. హెచ్.సుధీర్ కుమార్ రెడ్డి గారిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కర్నూలు పార్లమెంట్ వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య గారు మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా ఎస్పీ గారికి తెలిపారు. మేయర్ గారితో పాటు కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## ఎమ్మిగనూరులో కర్ణాటక మద్యం స్వాధీనం :: ఒకరి అరెస్టు

ఎమ్మిగనూరు:: జూలై 21: (విభారె న్యూస్):: కర్నూలు జిల్లాఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం మాచపురంలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు.బుధవారం ఎమ్మిగనూరు స్పెషల్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు ఆధ్వర్యంలో మాచపురం గ్రామానికి చెందిన తలారి పెద్ద లక్ష్మి నాయుడు నివాసంలో సోదాలు నిర్వహించారు. కర్ణాటక మద్యం 576 ఒరిజినల్ చాయిస్ విస్కీ, టెట్రా పాకెట్స్ ను స్వాధీనం చేసుకుని పెద్ద లక్ష్మి నాయుడు ను అరెస్టు చేశారు. ఈ సోదాల్లో ఎమ్మిగనూరు స్పెషల్ ఏన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఎస్ఐ సోమశేఖర రావు, హెడ్ కానిస్టేబుల్స్ రబ్బానీ, చంద్ర మోళి, ఇసి లు నరసింహ రెడ్డి, విజయ చంద్రుడు, ఇందుమతి, రాధమ్మ పాల్గొన్నారు.



# త్యాగాలపండుగ... ఘనంగా బక్రీద్ సంబరాలు.

నందికొట్కూరు జూలై: 21 ( విభారె) నందికొట్కూరు నియోజకవర్గం లోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో లో ని మసీదులలో మసీదు. ఈమమ్ లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి ఈ సందర్భంగా త్యాగాల పండుగ బక్రీద్ ..బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హా' అంటే ? "త్యాగాల పండుగ అన్నది. దీనికి రెండు నెలల ముందు వచ్చే మరొక పండుగ "రంజాన్" దీని అసలు పేరు "ఈదుల్ ఫిత్ర్" అంటే– "దానాల పండుగ ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి ఒక పండుగను "దానాల పండుగ అని.. మరొక పండుగను "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగింది..ఏమిటీ త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది.దానికి కారణం ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే!అసలు బలి ఇవ్వాల్సినవి ఏమిటి?ధర్మంలో ప్రార్ధన, ఉపవాసం, జంతు బలి ఇవ్వటం వగైరా క్రతువులు ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్ధేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే!ఇక బక్రీద్ రోజున దైవ మార్గంలో ఒక వ్యక్తి జంతు 'బలి దానం' ఇవ్వటం అన్న క్రతువుతో "ఖుర్బానీ (త్యాగం)" అన్న ప్రక్రియ పూర్తి అయిపోదు. నిజానికి ఒక వ్యక్తి చెయ్యవలసిన "ఖుర్బానీలు (త్యాగాలు)" ఏమిటో ఈ క్రింది ఖురాన్ వాక్యంలో చదవగలరు. "మీరు అమితంగా ప్రేమించే వస్తువులను (దైవ మార్గంలో) ఖర్చుపెట్టనంత వరకూ మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు" – 3:96అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగల గాలి.అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా–ద్వేషాలను బలి ఇవ్వాలి... వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి... చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలి...కాబట్టి బక్రీద్ రోజు జంతు బలి ఇవ్వటం అన్నది ఒక కేవలం ప్రవక్త ఇబ్రహీం (అలై) బలికి ఒక 'గుర్తు గా నిర్వర్తించే క్రతువు అయినప్పటికీ.. దైవ మార్గంలో అమితంగా ప్రేమించే వాటిని అంటే– మనిషి అమితంగా ప్రేమించే ధనాన్ని, ఆహార పదార్థాలను, వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.. దానితో పాటు ఈర్ష్యా–ద్వేషాలను, బలహీనతలను, చెడు కోరికలను బలివ్వాలి. ఈ రకమైన త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటం అన్న ప్రక్రియకు సార్ధకత చేకూరుతుంది.కాబట్టి దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తూ?ముస్లిం సోదరులకు నెహ్రూ నగర్ మహమ్మదీయ మజీద్ ఇమామ్ హఫీజ్ అబ్దుల్ మన్నాన్. వివరించారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుపతి, జూలై: 21 ( విభారె): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న పవిత్రోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. కోవిడ్ -19 వ్యాప్తి నేపథ్యంలో ఈ ఉత్సవాలను ఆలయంలో ఏకాంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 9 నుండి 10 గంటల వరకు పంచమూర్తులైన శ్రీ కపిలేశ్వరస్వామి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ చండికేశ్వరస్వామివార్ల ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, పసుపు, గంధం తదితర సుగంధ ద్రవ్యాలతో స్నపనతిరుమంజనం చేపట్టారు. సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు.ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా శైవాగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ సుబ్రమణ్యం, సూపరింటెండెంట్ శ్రీ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రెడ్డిశేఖర్, శ్రీ శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాగల మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

అమరావతి జూలై: 21 ( విభారె):రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ఎస్. స్టెల్లా తెలిపారు. ఈనెల 23న వాయువ్య బంగాళాఖాతంలో అల్ప పీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీంతో రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఎల్లుండి అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆమె తెలిపారు

## మండలంలో ప్రశాంతంగా బక్రీద్ వేడుకలు

**ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్న బక్రీద్ సంబరాలు**

కౌతాళం జూలై: 21 ( విభారె): కౌతాళం మండలం లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో మసీదులలో. ఈమమ్ లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవక్త గురించి ఈ సందర్భంగా త్యాగాల పండుగ బక్రీద్ ..బక్రీద్' పండుగ అసలు పేరు– ' ఈదుల్ – అద్ హా' అంటే ? "త్యాగాల ప్రతిఫలం పండుగని పేర్కొన్నారు.ప్రతీ వ్యక్తి ప్రవృత్తిలో "దాన గుణాన్ని" "త్యాగనిరతిని" పెంపొందించటానికి "త్యాగాల పండుగ అని నిర్దేశించటం జరిగిందన్నారు. త్యాగాల పండుగ సంక్షిప్తంగా ప్రవక్త ఇబ్రాహీం (అలై) దైవ మార్గంలో చేసిన బలికి గుర్తు గా దైవ మార్గంలో ఒక గొర్రెనో, మేకనో, లేక ఒంటెనో బలి ఇవ్వాల్సిందిగా నిర్దేశించటం జరిగింది. దానికి కారణం ఆ బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం బీదలకు పంచాలి తద్వారా ఎందరో ఆకలితో అలమటించే బీదలకు రుచికరమైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది. మరొక భాగం బంధువులు దగ్గరవారు ఇరుగుపొరుగు వారికి దానం చేసి మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసం అన్న ఉద్దేశంతో మాత్రమే!అసలు బలి ఇవ్వాల్సినవి ఏమిటి?ధర్మంలో ప్రార్ధన, ఉపవాసం, జంతు బలి ఇవ్వటం వగైరా క్రతువులు ఏదో పుణ్యం కోసం యాంత్రికంగా చేసుకుపోవటానికి నిర్ధేశించినవి కావు. కానీ, వాటి నిర్వర్తించటం ద్వారా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించి.. మంచిపనులు చేసే ప్రవృత్తిని జనింపజేయటమే!అమితంగా ప్రేమించే ధనాన్ని త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ప్రేమించే వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.అమితంగా ఇష్టపడే ఆహార పదార్థాలను త్యాగం చెయ్యగలగాలి.ఈ విధంగా మనిషి అమితంగా ప్రేమించే పై వాటిని త్యాగం చెయ్యటంతో పాటు మనిషి.. ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా–ద్వేషాలను బలి ఇవ్వాలి... వదులుకోలేని బలహీనతలను బలి ఇవ్వాలి..చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇవ్వాలని కోరారు. త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటమనే ప్రక్రియకు,సార్థకత,చేకూరుతుందని దైవమార్గంలో ఇచ్చే జంతు బలి (ఖుర్బానీ) అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకుని బక్రీద్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తూ?ముస్లిం సోదరులకు మొహమ్మద్ ముత్తాలి, మౌళి సబ్ హుస్సేన్ వలి తెలియజేశారు.

## కృష్ణమ్మ ఒడికి సంగమేశ్వరుడు

కర్నూలు జూలై: 21 ( విభారె):సప్తనదీ సంగమేశ్వరం వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో సంగమ తీరం సంద్రాన్ని తలపిస్తోంది. ప్రపంచం లో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం.కర్నూలు జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న లలితాసంగమేశ్వరుడు కృష్ణమ్మ ఒడికి చేరుకోవ డంతో సంగమేశ్వ రునికి చివరి పూజలు చేసి కృష్ణమ్మ కు మహామంగళ హారతిని అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ అందిం చారు. సంగమేశ్వరా లయం ఈ ఏడాది మార్చి 21వ తేదీ శ్రీశైల జలాశయం, కృష్ణా జలాల్లో నుండి బయటపడింది. తిరిగి ఇప్పుడు జులై 21వ తేదీ ఆలయం ప్రాంగణంలో నీళ్లు వచ్చి స్వామి గర్భలయంలోకి ప్రవేశించి.. వేపదారు శివలింగాన్ని తాకాయి.

# పెద్దన్నకు 'దండాలయ్యా..' అంటూ దండం



రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ప్రతి సినిమాకు సంగీతంను కీరవాణి అందించాడు. రాజమౌళి.. కీరవాణిల కాంబోలో సినిమాలన్నీ కూడా మ్యూజికల్ హిట్స్ అనడంలో సందేహం లేదు. అద్భుతమైన సాహిత్యంతో పాటు చిత్రీకరణ ఉండే రాజమౌళి సినిమాలోని పాటలు ఏళ్లకు ఏళ్లు తల్చుకుని పాడుకునేలా ఉంటాయి అనడంలో సందేహం లేదు.బాహుబలి సినిమాలోని పాటలు ఇంకా మారుమ్రోగుతూనే ఉన్నాయి అంటే ఏ స్థాయిలో ఆ పాటలు సక్సెస్ అయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఇక ఆర్ ఆర్ ఆర్ సినిమా కు కూడా ఖచ్చితంగా కీరవాణి అద్భుతమైన పాటలను అందిస్తాడనే నమ్మకంను ఇడస్ట్రీ వర్గాల వారు మరియు అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.ఆ నమ్మకంను ఏమాత్రం వమ్ము చేయను అంటూ పెద్దన్న కీరవాణి ఆర్ ఆర్ ఆర్ మేకింగ్ వీడియోకు అద్భుతమైన బీజీని అందించాడు. చిన్న వీడియోకే బీజీ అదిరి పోతే సినిమా మొత్తం కూడా అద్భుతంకు మరింతగా ఆకర్షణ జోడించినట్లు అవుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పెద్దన్న అంటూ కీరవాణిని రాజమౌళి పిలుచుకుంటారు. ఇద్దరి మధ్య ఎంతటి అద్భుతమైన బాండింగ్ ఉంటుందో.. ఇద్దరు టెక్నీషియన్స్ గా ఎంత హుందాగా వ్యవహరిస్తారో వారి ద్వారా వచ్చే ఔట్ పుట్ ను బట్టి అర్థం చేసుకోవచ్చు. రాజమౌళి మరియు కీవారణి ల కాంబోలో రాబోతున్న ఆర్ ఆర్ ఆర్ కూడా ఖచ్చితంగా మ్యూజికల్ గా బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం అంటున్నారు.కేవలం పాటలు మాత్రమే కాకుండా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంటుందనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి సినిమా లోని బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను మించి ఈ సినిమా లో బీజీ ఉంటుందని కొందరు యూనిట్ సభ్యులు చెబుతున్నారు.ఇది కేవలం ఇండియన్ భాషల్లో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో విడుదల కాబోతుంది. కనుక అందుకు అనుగుణంగా కూడా బీజీ ఉండేలా కీరవాణి అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగిస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. బాహుబలి సినిమాలో దండాలయ్య పాటను కీరవాణికి అన్వయించి అద్భుతం అంటూ ఆర్ ఆర్ ఆర్ మేకింగ్ వీడియో చూసిన ప్రతి ఒక్కరు కామెంట్స్ చేస్తున్నారు.కీరవాణి నుండి అద్భుతమైన ఔట్ పుట్ ను కేవలం రాజమౌళి మాత్రమే రాబట్టుకోగలరు. రాజమౌళి యొక్క గొప్ప మ్యూజిక్ టేస్ట్ కారణంగానే ఆర్ ఆర్ ఆర్ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాత్రమే కాకుండా పాటలు కూడా అద్భుతంగా వస్తున్నాయంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.సినిమాలోని ప్రతి పాట ఒక అద్భుతం అన్నట్లుగా ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు పదే పదే చెబుతున్న నేపథ్యంలో ఖచ్చితంగా ఆడియో రైట్స్ కు అదిరిపోయే రేటు వస్తుందని నమ్మకం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చివరి దశ చిత్రీకరణ జరుపుతున్నారు.రికార్డు బ్రేకింగ్ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమాను వచ్చే అక్టోబర్ లో దసరా కానుకగా విడుదల చేయబోతున్నట్లుగా మరోసారి అధికారికంగా ప్రకటన చేశారు. కాని కరోనా థర్డ్ వేవ్ మాత్రం వారిని కాస్త టెన్షన్ పెడుతోంది. ఇప్పటికే ఆలస్యం అవ్వడం వల్ల అక్టోబర్ లో విడుదల చేసి తీరాలని బయ్యర్లు కూడా కోరుతున్నారట.సాధ్యం అయినంత వరకు అక్టోబర్ లో విడుదల చేస్తారు. థర్డ్ వేవ్ ఏమైనా ఎఫెక్ట్ అయితే వచ్చే రిపబ్లిక్ డే వరకు సినిమా కోసం వెయిట చేయక తప్పదు అంటున్నారు. అల్లూరి కొమురం భీమ్ ల పాత్రలను తీసుకుని పూర్తిగా కల్పిత కథతో రూపొందిస్తున్నారు. రామ్ చరణ్ మరియు ఎన్టీఆర్ ల అభిమానులతో పాటు ప్రతి ఒక్క సినీ అభిమాని ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు.

# రామ్ చరణ్ మళ్ళీ డ్యూయల్ రోల్ చేయనున్నాడా..?

భారతదేశం గర్వించదగ్గ దర్శకులతో శంకర్ ఒకరు. తమిళ నాట సినిమాలు తీసే శంకర్.. తన సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన అగ్ర దర్శకుడు.. కమర్షియల్ సినిమాతో సోషల్ మెసేజ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. 'జెంటిల్ మ్యాన్' 'భారతీయుడు' 'ప్రేమికుడు' 'ఒకే ఒక్కడు' 'శివాజీ' 'రోబో' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో ఎప్పటి నుంచో టాలీవుడ్ స్టార్ హీరోలతో స్ట్రెయిట్ తెలుగు సినిమా చేయాలని శంకర్ చూస్తున్నారు. అయితే ఇన్నేళ్ళకు గానూ శంకర్ తెలుగులో సినిమా కార్యరూపం దాల్చబోతోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో షో మ్యాన్ శంకర్ ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందించడానికి రెడీ అయ్యారు.శంకర్ – చరణ్ కాంబోలో రాబోతున్న 'ఆర్‌సీ15' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తో తెరకెక్కే ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు – శిరీష్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ సినిమా శంకర్ శైలిలో సందేశాత్మక అంశాలతో రూపొందే కమర్షియల్ చిత్రం అని టాక్ నడుస్తోంది. అంతేకాదు ఇది 'ఒకే ఒక్కడు' తరహాలో పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని.. ఇందులో చరణ్ పొలిటీషియన్ గా నటిస్తారని అంటున్నారు. దీంతో చరణ్ ని కొత్త అవతారంలో చూడబోతున్నామని మెగా ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎగ్జైటింగ్ గా ఉన్నారు.అయితే ఇప్పుడు మెగా అభిమానులను ఖుషీ చేసే మరో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే శంకర్ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడట. గతంలో చరణ్ 'నాయక్' సినిమాలో ద్విపాత్రాభినయం చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ క్రమంలో మరోసారి 'ఆర్‌సీ15' తో డబుల్ రోల్ లో మెప్పిస్తారో లేదో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. ఇకపోతే 'శంకర్ – చరణ్' సినిమా కోసం డైలాగ్స్ రాయడానికి ప్రముఖ రచయిత బుర్రా సాయి మాధవ్ ని తీసుకున్నారు. ఈ విషయాన్ని ఇటీవలే 'హరి హర వీరమల్లు' రచయిత ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.








## హిడెన్ ట్యాలెంట్ కి ఛాన్సిచ్చిన రాక్ స్టార్ దేవీశ్రీ

వెతికితే కాలికి తగిలిన తీగలా.. చాలా మంది ప్రతిభావంతులైన గాయనీగాయకులు కనిపిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల్లో చాలా హిడెన్ ట్యాలెంట్ వెలుగు చూడకుండా సరైన అవకాశం ఎలా వెతుక్కోవాలో తెలియని సన్నివేశంలో ఉంటారు. గాలి పాటగాళ్లు బాత్రూమ్ సింగర్లు అనుకుంటాం కానీ.. పిలిచి ఛాన్సిస్తే కొంచెం ఎంకరేజ్ చేసినా సినీ వేదికలపై పాడగలిగే సత్తా ఉన్నవాళ్లు చాలామంది ఉంటారు. కానీ అందరినీ అకాశం వరించదు. తెలివిగా వెతుక్కునేవారికే అది సాధ్యం.ఇటీవల మంత్రి కేటీఆర్ .. రాక్ స్టార్ దేవీశ్రీల నడుమ ఓ గమ్మత్తయిన సంభాషణ జరిగింది. తెలంగాణలో హిడెన్ గా దాగి ఉన్న ఒక వర్ధమాన గాయని వీడియోని చూసి దానిని దేవీశ్రీకి ట్యాగ్ చేసి సాయం అడిగారు కేటీఆర్. వెంటనే స్పందించిన దేవీశ్రీ తాను ఎవరో కనుక్కుని సాయం చేస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. ఆ ప్రతిభావంతురాలైన గాయని వివరాల్ని సేకరించారు. తమిళంలో చేస్తున్న ఓ సింగింగ్ షోలో సదరు గాయనికి అవకాశం ఇచ్చారు. తద్వారా ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చారు. ఇదే విషయాన్ని కేటీఆర్ కి వెల్లడించగా ఆయన సంతోషించారు.ఇంతకీ ఎవరీ వర్ధమాన గాయని? అంటే... పేరు శ్రావణి. మెదక్ జిల్లాకి చెందిన యువగాయని.. తను అద్భుతంగా పాడుతోందని దేవీశ్రీ కితాబిచ్చేశారు. చాలా కాలం క్రితం రాణు మోండల్ అనే ఫుట్ పాత్ సింగర్ ని ఇదే విధంగా వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. రాణు ఓ రైల్వే స్టేషన్ పరిసరాల్లో భిక్షమెత్తుకుని జీవించేవారు. సెలబ్రిటీ కళ్లలో పడ్డాక హిందీ గాయనిగా అద్భుతమైన పాటలు పాడారు.అభినవ లతామంగేష్కర్ అంటూ ప్రశంసలు కురిపిస్తూ తనకు పలువురు సెలబ్రిటీలు ఆర్థికంగా సాయం చేశారు. అదే తీరుగా సంగీత దర్శకుడు కోటి కూడా బేబి అనే పల్లెకోకిలను గాయనిగా పరిచయం చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**